- రూ.25కే భారత్ రైస్.. విక్రయించనున్న కేంద్రం
- పీఎఫ్‌లో కొవిడ్ అడ్వాన్స్ నిలిపివేత: ఈపీఎఫ్‌వో
- అమృత్ భారత్ రైలు కనీస చార్జీ రూ.35: రైల్వే
- ద్వారక దర్శనానికి సబ్‌మెరైన్‌లో ప్రయాణం!
- పాక్‘ఫతాహ్-2’ ప్రయోగం విజయవంతం

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




ప్రపంచం మెచ్చిన హైదరాబాద్ బిర్యానీ

‘టేస్ట్ అట్లాస్’లో 39వ స్థానం › 10


గురువారం THURSDAY 28.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12 Pages: 12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 183 ‖ వెల (Price) రూ.6.50


పాడ్యమి

గురువారం, సూర్యోదయం: 6-44, సూర్యాస్తమయం: 5-50. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి ఉదయం 6-47 వరకు, తదుపరి విదియ. నక్షత్రం: పునర్వసు రాత్రి 1-05 వరకు. వర్జ్యం: పగలు 12-17 నుంచి పగలు 2-00 వరకు. రాహుకాలం: పగలు 1-40 నుంచి పగలు 3-03 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-26 నుంచి ఉదయం 11-10 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-52 నుంచి పగలు 3-36 వరకు. అమృతకాలం: రాత్రి 10-31 నుంచి రాత్రి 12-13 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




బుధవారం సచివాలయంలో ప్రజాపాలన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు

# నేటినుంచే గ్యారెంటీల మేళా

## ‘ప్రజాపాలన’లో జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ

- ఇప్పటికే లబ్ధిపొందితే దరఖాస్తు అక్కర్లేదు
- రేషన్‌కార్డు ఉంటేనే గ్యారెంటీలకు అర్హత
- కార్డు లేకపోతే కొత్తగా దరఖాస్తుకు చాన్స్
- ఇప్పటికే గ్రామాలకు చేరిన అప్లికేషన్లు
- కార్యక్రమానికి 3,714 బృందాల ఏర్పాటు
- వంద దరఖాస్తులకో కౌంటర్: సీఎస్

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం అమలు చేయనున్న ఐదు గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభంకానున్నది. గురువారం (28వ తేదీ) నుంచి జనవరి 6వ తేదీ వరకు (31, 1వ తేదీ మినహా) దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగనున్నది. ఇందుకు సంబంధించి అధికారులు ఆయా గ్రామాల్లో ప్రత్యేక కౌంటర్లతోపాటు ఇతర ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం రేషన్‌కార్డు కలిగి ఉన్నవారు మాత్రమే గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెప్తున్నారు. అదే విధంగా రైతుబంధు, ఆసరా పథకంలో ఇప్పటికే లబ్ధి పొందుతున్న రైతులు, వృద్ధులు తదితరులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఎవరైతే లబ్ధిపొందడం లేదో వాళ్లు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్యారెంటీల దరఖాస్తు ఫారాన్ని బుధవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి › 2వ పేజీలో

### దరఖాస్తు పేరుతో దగా

పార్లమెంట్ ‘కోడ్’ కూసేదాకా కాలయాపన

బీఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్ › 2

### నిజమైన అర్హులకు పథకాలు

- ఒకరి తరఫున మరొకరు దరఖాస్తు ఇవ్వొచ్చు
- ఇందుకోసం అక్కడే ప్రత్యేక కౌంటర్లు
- ప్రజాపాలనలో రేషన్‌కార్డుతోపాటు
- ఇతర సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ
- 100 రోజుల్లో పథకాలు అమలు చేస్తాం
- రైతుబంధుపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం
- టీఎస్‌పీఎస్సీ కొత్త చైర్మన్ నియామకం
- తర్వాతే ఉద్యోగాల భర్తీ చేపడతాం › 2
- ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ: సీఎం



# హైర్ బస్సుల సమ్మె సైరన్

- 5 నుంచి సమ్మెకు వెళ్లే యోచనలో ఓనర్లు
- మహిళలకు ఉచిత ప్రయాణంతో ఇబ్బందులు, ఓవర్‌లోడ్ ఇన్సూరెన్స్ నిబంధనలు మార్చాలి
- కేఎంపీఎల్ రేట్లు సవరించాలని వినతి
- సమస్యల పరిష్కారానికి డెడ్‌లైన్

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా ఉత్పన్నమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ అద్దెబస్సుల యజమానుల సంఘం డిమాండ్ చేసింది. తమ ప్రధాన సమస్యలను జనవరి 5లోపు పరిష్కరించాలని, లేదంటే అదే రోజు నుంచి బస్సులను నిలిపివేస్తామని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా 2,700 ఆర్టీసీ అద్దె బస్సులు తిరుగుతున్నాయి. వీటిలో వెయ్యి ఎక్స్‌ప్రెస్‌లు, 700 పల్లె వెలుగు బస్సులు, మిగిలిన వెయ్యి సిటీ బస్సులు ఉన్నాయి. ఉచిత ప్రయాణం కారణంగా బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య పెరిగింది. ఫలితంగా బస్సుల్లో ఓవర్‌లోడ్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ కారణంగా అద్దె బస్సుల యజమానులకు ఆర్టీసీ చెల్లించే ధరలు గిట్టుబాటుకావడం లేదు. దీనికి తోడు రిజిస్ట్రేషన్ సమయంలో విధించిన నిబంధనలు తలనొప్పిగా మారాయి. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ వర్తించదు. బస్సు యజమానులే నష్టాన్ని భరించాల్సి వస్తుంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఈ నిబంధనను సడలించాలని › 2వ పేజీలో

# పల్లె.. పట్నం.. పడిశం

- ఒక్కసారిగా పడిపోయిన ఉష్ణోగ్రతలు
- జలుబు, దగ్గుతో బాధపడుతున్న పిల్లలు
- ఆందోళన వద్దంటున్న వైద్య నిపుణులు



హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయాయి. దీంతో పల్లె, పట్నం తేడా లేకుండా ప్రతి ఇంట్లో కనీసం ఒక్కరైనా జలుబు, దగ్గుతో బాధపడుతున్నారు. ముఖ్యంగా పిల్లలను పడిశం పట్టి పీడిస్తున్నది. మరోవైపు కొవిడ్ కేసులు పెరుగుతుండటంతో.. వచ్చింది సాధారణ జలుబేనా? కాదా? అనే అనుమానం చాలా మందిలో మెదులుతున్నది. అయితే ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఉష్ణోగ్రతలు పడిపోయినప్పుడు జ్వరం, జలుబు, దగ్గు వంటివి సాధారణమేనని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇలాంటి లక్షణాలతో దవాఖానలకు వస్తున్నవారి సంఖ్య కాస్త ఎక్కువగానే ఉన్నా.. సీజనల్ జ్వరాల మాదిరిగా లేదని స్పష్టం చేస్తున్నారు. ఉదాహరణకు హైదరాబాద్‌లోని నిలోఫర్ దవాఖానలో సెప్టెంబర్, అక్టోబర్ సమయంలో జ్వరం, దగ్గు, జలుబు లక్షణాలతో ఇన్‌పేషంట్లుగా చేరే పిల్లల సంఖ్య రోజూ 300-400 వరకు ఉండేదని, ఇప్పుడు 80-100 మధ్య నమోదవుతున్నదని దవాఖాన సూపరింటెండెంట్ ఉషారాణి తెలిపారు. ఇప్పుడు జలుబు, దగ్గుతో రోజూ 250 మంది పిల్లలు ఓపీకి వస్తున్నారని, సీజనల్ వ్యాధుల సమయంతో పోల్చితే ఇది తక్కువేనని తెలిపారు. కాబట్టి › 3వ పేజీలో

### 9 నెలల చిన్నారికి కరోనా

- నిలోఫర్ దవాఖానలో చికిత్స.. 4కు చేరిన కొవిడ్ కేసులు
- దేశవ్యాప్తంగా కొత్తగా 40 జేఎన్.1 వేరియంట్ కేసులు
- కర్ణాటకలో హోం ఐసొలేషన్ తప్పనిసరి చేస్తూ నిర్ణయం › 7



### ‘సింగరేణి’ విజేత ఏఐటీయూసీ

గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీపై గెలుపు

11 ఏరియాల్లో ఐదు చోట్ల విజయఢంకా › 10

### ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ పరీక్షలు


ఒకట్రెండు రోజుల్లో విడుదల కానున్న షెడ్యూల్ › 8

పదోతరగతి పరీక్షలు మార్చి 18 నుంచి జరిగే చాన్స్

### మే రెండోవారంలో టీఎస్‌ఎంసెట్

ఫిబ్రవరిలో నోటిఫికేషన్

సమీక్షించిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ › 8



### ఎంఫిల్‌కు గుర్తింపు లేదు

ఆ కోర్సుల్లో చేరొద్దు: యూజీసీ

కోర్సులు ఆఫర్ చేయొద్దని యూనివర్సిటీలకు ఆదేశం › 7


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹ 80

ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 90

డ్రెస్డ్ స్కిన్‌తో కిలో 162

రిటైల్ లైవ్ బర్డ్ కిలో 112

స్కిన్‌లెస్ కిలో 185

Conditions Apply.


# ఇంటర్ అడ్మిషన్లు హైజాక్

## కార్పొరేట్ కాలేజీల మాయ.. వచ్చే ఏడాది సీట్లు ఇప్పటికే బ్లాక్

- పదో తరగతి పరీక్షలకు ముందే సీట్ల కోసం పోటీ
- కృత్రిమ డిమాండ్ సృష్టిస్తున్న ప్రైవేటు కళాశాలలు
- తల్లిదండ్రుల బలహీనతే ఆసరాగా భారీ దందా



విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ కీలకం.. ఏ కాలేజీలో చేరితే బెటర్, ఏ కోర్సు తీసుకుంటే మంచిదని 8,9 తరగతుల నుంచే తల్లిదండ్రులు, విద్యార్థులు మథనపడుతుంటారు. ఇప్పడీ బలహీనతే కార్పొరేట్ కాలేజీలకు దందాగా మారింది. పదోతరగతి పరీక్షల షెడ్యూల్ రాకముందే, పరీక్షలు కాకముందే, ఫలితాలు వెలువడకముందే.. పలు కాలేజీల్లో 2024-25 ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్లు పూర్తయ్యాయంటూ కృత్రిమ డిమాండ్ సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ పరిధిలోని కాలేజీల్లో సీట్లను బ్లాక్ చేస్తూ అందినకాడికి సొమ్ము చేసుకుంటున్నాయి.

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : పదోతరగతి పరీక్షల షెడ్యూలే రాలేదు.. పరీక్షలు నిర్వహించనేలేదు.. ఫలితాలే వెలువడలేదు. కానీ పలు కాలేజీల్లో ఇప్పటికే 2024-25 ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్లు పూర్తయ్యాయి. ప్రత్యేకించి గ్రేటర్ హైదరాబాద్‌లోని కార్పొరేట్ కాలేజీల్లోనే ఈ పరిస్థితి నెలకొన్నది. కాలేజీలు సీట్లు అయిపోతున్నాయంటూ కృత్రిమ డిమాండ్‌ను సృష్టించి సొమ్ము చేసుకొంటున్నాయి. అడ్వాన్స్‌డ్ బుకింగ్ పేరుతో సీట్లను బ్లాక్ చేస్తున్నారు. ఇప్పుడయితే రాయితీలిస్తాం.. ఆ తర్వాత ఫీజులు పెరుగుతాయంటూ తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కొంచెం ఆలస్యంగా వచ్చిన వారి నుంచి భారీగా ఫీజులు గుంజుతున్నాయి. ఈ కృత్రిమ పోటీతో తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. మంచి కాలేజీల్లో సీట్లు దొరకవేమోనన్న ఆందోళనలో తల్లిదండ్రులు కాలేజీల వెంట పరుగులు పెడుతున్నారు. ఇంటర్‌బోర్డు అధికారులు ఈ దందాను అరికట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. వాస్తవానికి పదోతరగతి పరీక్షలు ముగిసి, ఫలితాలు వెల్లడించిన › 8వ పేజీలో



# సెన్సెక్స్ @ 72,000

- రికార్డు స్థాయి గరిష్ఠానికి సూచీలు
- నాలుగో రోజూ అదరగొట్టిన మార్కెట్

స్టాక్ మార్కెట్లు మరో రికార్డు సృష్టించాయి. దేశీయ స్టాక్ మార్కెట్ చరిత్రలో తొలిసారిగా సెన్సెక్స్ 72 వేల పాయింట్ల మార్క్‌ను అధిగమించింది. గడిచిన నాలుగు రోజుల్లో మదుపరుల సంపద రూ.11 లక్షల కోట్ల మేర పెరిగింది. › 12


### రూపీ మళ్లీ డౌన్

ఒక్కరోజే 15 పైసలు పతనం

83.34కు చేరిక

# గ్రూప్-2 పరీక్ష మళ్లీ వాయిదా

- కొత్త తేదీలు త్వరలో ప్రకటిస్తామన్న టీఎస్‌పీఎస్సీ
- 783 పోస్టుల కోసం 5 లక్షల మంది దరఖాస్తు
- ఇప్పటికే రెండుసార్లు వాయిదా.. నిరాశలో అభ్యర్థులు



హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): వచ్చే నెల 6, 7 తేదీల్లో జరగాల్సిన గ్రూప్-2 పరీక్ష మరోసారి వాయిదా పడింది. ఈ మేరకు బుధవారం అధికారంగా టీఎస్‌పీఎస్సీ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రెండుసార్లు వాయిదాపడిన గ్రూప్-2 పరీక్ష తాజాగా మరోసారి వాయిదా పడటంతో అభ్యర్థుల్లో గందరగోళం నెలకొన్నది. ఈ క్రమంలో కొత్త పరీక్ష తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని టీఎస్‌పీఎస్సీ అధికారులు తెలిపారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌తోపాటు మరో ముగ్గురు సభ్యుల రాజీనామా నేపథ్యంలో పరీక్షపై అభ్యర్థుల్లో అయోమయం నెలకొన్నది. రాష్ట్రంలో గ్రూప్-2 క్యాటగిరీ కింద 18 విభాగాల్లో 783 ఉద్యోగాల భర్తీకి నిరుడు డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదల అయింది. 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు దరఖాస్తులను స్వీకరించారు. 5,51,943 మంది దరఖాస్తు › 8వ పేజీలో

# దళితబంధుతో పెట్రోల్‌బంక్

## 9 మంది లబ్ధిదారుల పొత్తు.. ప్రభుత్వ సాయంతో పదిరలో ఏర్పాటు





రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిరలో దళితబంధు లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న పెట్రోల్ బంక్

- కామారెడ్డి-కరీంనగర్ ప్రధాన రహదారిపై రూ.1.70 కోట్లతో ఫిల్లింగ్ స్టేషన్
- లబ్ధిదారుల్లో 8 మంది మహిళా కూలీలే
- బంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే కేటీఆర్

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 27: ఏండ్లుగా చీకట్లో మగ్గుతూ, అభివృద్ధికి ఆమడ దూరంలో కొట్టుమిట్టాడుతున్న దళితుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా కేసీఆర్ తీసుకొచ్చిన దళితబంధు పథకం వారి తలరాతను మార్చుతున్నది. వారికి బతుకుబాట చూపుతున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో తొమ్మిది మంది ఏకమై తీసుకున్న నిర్ణయం దళిత జాతికే ఆదర్శంగా నిలుస్తున్నది. గ్రామంలోని తొమ్మిదిమంది కలిసి పెట్రోల్ బంకు ఏర్పాటు చేసుకోవడం, బుధవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ప్రారంభించి అందుబాటులోకి తేగా, సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.

**తొమ్మిది కుటుంబాల్లో వెలుగులు..**

దళితుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా కేసీఆర్ సర్కార్ దళితబంధుకు శ్రీకారం చుట్టింది. తొలుత రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో వంద మందికి ఈ పథకాన్ని వర్తింపజేయాలని అప్పట్లో నిర్ణయించారు. ఈ క్రమంలో అప్పటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కేటీఆర్ › 10వ పేజీలో



అమెరికాలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన వాహనాలు

# అమెరికాలో ఆరుగురు ఏపీ వాసుల దుర్మరణం

- కారును ఢీకొట్టిన లారీ.. ఒకరి పరిస్థితి విషమం
- మృతులు ఏపీ ఎమ్మెల్యే సతీశ్ బంధువులు

అమలాపురం, డిసెంబర్ 27: అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆరుగురు మరణించారు. వీరంతా ముమ్మిడివరం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే వెంకట సతీశ్‌కుమార్ బంధువులు. జార్జియా రాష్ట్రంలో నివాసముంటున్న పీ నాగేశ్వరరావు క్రిస్మస్ సెలవుల్లో టెక్సాస్‌లోని తమ బంధువు ఇంటికి వెళ్లారు. కారులో మొత్తం ఏడుగురు వెళ్లి మంగళవారం తిరుగు పయనమయ్యారు. మార్గమధ్యలో వీరి కారును ఎదురుగా వస్తున్న ఓ లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో నాగేశ్వరరావు ఆయన కుటుంబసభ్యులు సీతా మహాలక్ష్మి, నవీన, కృత్రిక్, నిశిత, మరొకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర › 7వ పేజీలో